క్లుప్తంగా

దరఖాస్తుల స్వీకరణ

మర్రిగూడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో అడ్మిషన్లకు ఈ నెల 15వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివస్వరూపరాణి శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో ఖాళీగా ఉన్న వంద సీట్లు, అదేవిధంగా 7నుంచి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న నిర్వహిస్తారన్నారు.

ఆలయ పాలకమండలి నియామకం


బి.రాజుగౌడ్, చైర్మన్

చిట్యాల : పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యులను శుక్రవారం ప్రభుత్వం ప్రకటించింది. ఆలయ చైర్మన్‌గా బాలగోని రాజుగౌడ్, డైరెక్టర్లుగా ఆవుల జానయ్య, ఎదుళ్ళ రాంరెడ్డి, ఏర్పుల పార్వతమ్మ, అర్రూరి శ్రీనివాస్‌లు నియామకమయ్యారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సందా సైదులు అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉరిపక్క నగేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట లపంగి భిక్షం, ఉరిపక్క ముత్తయ్య, దశరథ, లెంకలపల్లి స్వామి, గ్యార రమణ, ఉరిపక్క వెంకటయ్యలు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీ హెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింగరావు, ఉపాధ్యాయులు వెంకట్రావు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ


అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారితో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామంలో గల జెడ్పీ హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. డ్రాపౌట్స్ పై దృష్టి సారించాలని అధ్యాపకులకు సూచించారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం


కంటి పరీక్షలు చేయించుకుంటున్న నకిరేకల్ ఎంపీపీ శ్రీదేవి

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాదగోని శ్రీలతకొండయ్య, నాయకులు చెనగాని సుధాకర్, నందాయాదవ్, వేణు, రమేష్, రామలింగం, సాయి రామకృష్ణ పాల్గొన్నారు.

చండూరు : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బంగారిగడ్డ సర్పంచు పల్లె వెంకటయ్యగౌడ్ అన్నారు. ఎంపీడీఓ యాకూబ్‌నాయక్‌తో కలిసి బంగారిగడ్డ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు ఉన్నవారు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వీఓఏల ముందస్తు అరెస్టు

కేతేపల్లి : తమ సమస్యల పరిష్కారానికి శుక్రవారం చల్లో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన మండలంలోని వీఓఏలను శుక్రవారం ఉదయం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ పదేళ్లుగా కనీస వేతనానికి నోచుకోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అరెస్టయిన వారిలో బి.సత్యనారాయణ, మరియరోజా, శ్రీను, భాగ్యలక్ష్మి, మంగరాణి, సరిత, మట్టయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.


పోలీసుల అదుపులో వీఓఏలు

‘భగీరథ’ నీళ్లకు ప్రజల పాట్లు!

- ట్యాంకు ఉన్నప్పటికీ సరఫరా కాని నీళ్లు
- ఇబ్బందులు పడుతున్న గంగోరిగూడెం గ్రామవాసులు
- వినతులు ఇచ్చినా పట్టించుకోని అధికారులు


వృథాగా ఉన్న మిషన్ భగీరథ నీటి ట్యాంక్

మునుగోడు : ప్రతి ఇంటికీ శుద్ధ జలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేసి మంచి నీటి ట్యాంకు నిర్మించి ఇంటింటికీ నల్లాలు బిగించి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తోంది. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా మునుగోడు మండలంలోని గంగోరిగూడెం గ్రామంలో కూడా మంచినీటి ట్యాంకు నిర్మించారు. కానీ ఆ గ్రామ ప్రజలకు మాత్రం మిషన్ భగీరథ నీళ్లు అంతంత మాత్రంగానే సరఫరా అవుతున్నాయి.

నాలుగేళ్ల క్రితం ట్యాంక్ నిర్మాణం

గంగోరిగూడెం గ్రామంలో మొత్తం 108 ఇళ్లల్లో దాదాపు 730 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా నీటి సరఫరా కోసం నాలుగేళ్ల క్రితం గ్రామంలో మంచి నీటి ట్యాంక్ నిర్మించారు. అంతేకాకుండా ఇంటింటికీ పైపులైన్లు వేసి నల్లాలు బిగించారు. కానీ నీటిని సరఫరా చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాలుగేళ్ల కాలంలో ఏఒక్కరోజు కూడా గ్రామంలోని ప్రజలందరికీ సరిపడా నీరు సరఫరా చేయలేదు. కేవలం 30 నుంచి 40 ఇళ్లకు మాత్రమే, అవి కూడా నాలుగైదు బిందెల నీరు మాత్రమే సరఫరా అవుతున్నాయి. మిగిలినవారికి నీరు సరఫరా కాకపోవడంతో ఆ గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద డబ్బులు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

అధికారులకు విన్నవించినా..

గంగోరిగూడెం గ్రామం ఎత్తయిన భాగంలో ఉండడంతో సింగారం గ్రామంలోని సంపు నుంచి వచ్చే నీరు ఈ గ్రామంలోని ట్యాంకులోకి ఎక్కడం లేదు. ప్రత్యేకంగా ఓ మోటారు ఏర్పాటు చేస్తేనే నీరు సరఫరా అవుతుంది. ఆ విషయం తెలిసినా అధికారులు మోటారు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. తమ గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో సంబంధిత అధికారుల దృష్టికి ఆ గ్రామ సర్పంచ్ తీసుకుపోవడంతోపాటు జిల్లాస్థాయి అధికారులను కలిసి విన్నవించారు. అయినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి సరిపడా మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేవిధంగా చొరవచూపాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



మా గ్రామంలో ఏ ఒక్క రోజు కూడా ఇళ్లకు మిషన్ భగీరథ నీరు సరిపడా సరఫరా కావడంలేదు. ఎలాగైనా మా గ్రామానికి నీరు సరఫరా చేయాలని అనేక మార్లు మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు విన్నవించా. కానీ నేటికీ సమస్యను పరిష్కరించలేదు.

– పానుగంటి పారిజాత, గంగోరిగూడెం సర్పంచ్

మోటార్ కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాం

ట్యాంకును ఎత్తయిన ప్రదేశంలో కట్టడంతో నీరు ఎక్కడం లేదు. దీంతో ఆ గ్రామంలో చిన్న ట్యాంక్‌కు కనెక్షన్ ఇచ్చి నీరు సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు సగం ఇళ్లకు నీరు సరఫరా అవుతోంది. మిగిలిన ఇళ్లకు సరఫరా చేసేందుకు కొత్త మోటార్ కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాం. రాగానే అందరికీ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– అజయ్, మిషన్ భగీరథ ఏఈ

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


కట్టంగూర్ : బొల్లేపల్లి హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


కట్టంగూర : అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు


చండూరు : పుల్లెంల పాఠశాలలో..



మునుగోడు మండలంలోని కొంపల్లిలో..

చండూరు : చండూరు మండలంలోని పుల్లెంల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు భిక్షం, మధు, ప్రసాద్, పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎం యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ జీడిమడ్ల యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని బొల్లేపల్లి హైస్కూల్, మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా అలరించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చినవారికి ఆయా పాఠశాల హెచ్ఎంలు నడింపల్లి వెంకటేశం, ఇందిరాదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మాంగరావు, నాగభూషణం, హనుమంతు, అశోక్‌రెడ్డి, యాదయ్య, విజయ్‌కుమార్, శివశంకర్, స్వరూపారాణి, ఎస్ రవికుమార్, భార్గవి ఉన్నారు.

ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలం



నల్లగొండలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణ సమీపంలోని చర్లపల్లిలో బీజేపీ శక్తి కేంద్రం సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ పట్టణ కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో రూ.700 కోట్లతో ఐటీ హబ్, రహదారుల విస్తరణ, సుందరీకరణ పేరు చెప్పి కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. విద్య, వైద్యం ఉద్యోగ, ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. రైతులకు రైతుబంధు ఇచ్చి ఇతర సబ్సిడీలన్నీ ఎత్తేశారన్నారు. రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్.. నాలుగేళ్లు దాటినా మాఫీ చేయకపోవడంతో బ్యాంకుల్లో అసలుకు వడ్డీ రెట్టింపు అయిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూకబ్జాలు చేయడంతో పాటు కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, దాయం భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీజేపీ ప్రధాన లక్ష్యం

మునుగోడు : దేశంలోని పేద ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పర్తి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శక్తి కేంద్ర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ ఇప్పటికే పేదలందరికీ గ్యాస్ కనెక్షన్, ఇంటింటికీ మరుగుదొడ్డి వంటి సంక్షేమ పథకాలు అందించారన్నారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. అనంతరం శక్తి కేంద్రం కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూదల భిక్షంగౌడ్, భవనం మధుసూదన్‌రెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, మాజీ సర్పంచ్ బూడిద లింగయ్యయాదవ్, సైదులు, నందిపాటి రమేష్, బోయ సురేష్, నర్సింహ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతుల ఆందోళన


తిప్పర్తిలో అద్దంకి- నార్కట్‌పల్లి రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతులు


నకిరేకల్ : మర్రూరు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

రామగిరి(నల్లగొండ) : విద్యుత్ కోతలను నిరసిస్తూ తిప్పర్తి మండలంలోని రైతులు శుక్రవారం మండల కేంద్రంలో అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించి విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కరెంట్ ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియక అయోమయ స్థితిలో ఉన్నామని వాపోయారు. ఒకవైపు వరికి అగ్గి తెగులు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లిందని, మరోవైపు నీళ్లు లేక చేలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు ఫోన్ చేసినా స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లె ఎల్లయ్య, గుండు రవిగౌడ్, గుండు శ్రీనివాస్‌గౌడ్, చింతకుంట్ల నాగరాజు, పోలగోని శ్రీనివాస్, పాల్వాయి వెంకట్ రెడ్డి, బత్తిని సోమరాజు, గుండా వినయ్, గోలి జగన్ రెడ్డి, వల్లపురెడ్డి వెంకట్‌రెడ్డి, సైదులు, వెంకన్న, నాగరాజు, కొండయ్య, వెంకన్న పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

నకిరేకల్ : కరెంటు కోతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నకిరేకల్ మండలంలోని మర్రూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట శుక్రవారం రైతులు ధర్నాకు దిగారు. నాలుగు రోజుల నుంచి మధ్యాహ్న సమయంలో కరెంటు ఇవ్వడం లేదని సబ్ స్టేషన్‌లోని అన్ని ఫీడర్లను బంద్ చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెబుతూ రెండు గంటలు కూడా ఇవ్వడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కోతలు లేకుండా చూస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

విద్యుత్ కోతలు విధించొద్దని వినతి

యాసంగి పంటలకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో రైతులు నకిరేకల్‌లోని విద్యుత్ ఏడీఏ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా నకిరేకల్ నియోజకవర్గంలో విద్యుత్ కోతలు విధించడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. వినతిపత్రం అందించినవారిలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు చింతల శ్రీనివాస్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, పశుపతి, పందిరి సతీష్, మహేష్ ఉన్నారు.

విద్యుత్ కోతలతో ఎండుతున్న పొలాలు

మునుగోడు : మండలంలోని కల్వలపల్లి గ్రామంలోని పలువురు రైతుల వరి పొలాలు ఎండిపోతున్నాయి. వారం రోజుల క్రితం వరకు రోజుకు 15 గంటలకు తగ్గకుండా వచ్చిన విద్యుత్.. ఐదారు రోజుల నుంచి రోజుకు కేవలం 2 గంటలు మాత్రమే వస్తుండడంతో పొలాలు నిలువునా ఎండిపోతున్నాయి. సంబంధిత అధికారులను అడిగితే, తమకు ఏమీ తెలియదని, పై నుంచి విద్యుత్ సరఫరా వస్తే చేస్తామని చెబుతున్నారు. దీంతో వరి పంట సాగుచేసిన రైతులు దిక్కు తోచని స్థితిలో పడ్డారు. ఇలాగే మరో రెండు, మూడు రోజులు విద్యుత్ సరఫరా 2 గంటలు మాత్రమే వస్తే తమ పంటలు వదిలేసుకోవాల్సిందేనని వాపోతున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

నల్లగొండ : సెర్ప్ ఉద్యోగులకు ప్రభుత్వం పే స్కేల్ ప్రకటించడంపై జిల్లా సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో నామమాత్రపు ఉద్యోగ భద్రతతో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగుల శ్రమను గుర్తించి సీఎం కేసీఆర్ పేస్కేల్ ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి నర్సయ్య, జిల్లా జాక్ ఓబీలు యాదయ్య, వినోద, శ్రీను, మోహన్‌రెడ్డి, రామలింగయ్య, బెనర్జి, అరుణ్‌కుమార్, కృష్ణమూర్తి, శ్రీను, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ భారతి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మర్రిగూడ : గ్రామ భారతి విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు వై.బృందాధర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామభారతిలో చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌ను ఆయన సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతులపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ, సభ్యులు ఈద భాస్కర్, లక్ష్మీకిరణ్, కొండ వెంకన్న, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి ఆర్.తేజస్వి, రాము, ఈశ్వర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, యశోద, గ్రామభారతి ఇన్‌చార్జ్ మోహన్‌రావు, జగత్‌రెడ్డి పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్ : ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ఈ నెల 12న నకిరేకల్‌లో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బెజవాడ సరోజనసైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేళాలో 80 కంపెనీల్లో 8వేలకు పైగా ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, వార్డు సభ్యులు రమేష్, గణేశ్, రాజు, నర్సింహ, ధనుంజయ్, చారి, నరేష్, లింగస్వామి ఉన్నారు.

గురుకుల పాఠశాలను తరలించొద్దని ధర్నా


ధర్నా చేస్తున్న నాయకులు

నకిరేకల్ : నకిరేకల్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలను కట్టంగూర్‌కు తరలించకుండా ఇక్కడే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్పీ, ఎస్ఎస్‌యూఐ, టీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నకిరేకల్‌లోని సొంత భవనం నిర్మించి ఇక్కడే కొనసాగించేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రియదర్శిని, ఎస్ఎస్‌యూఐ నియోజకర్గ ఇన్‌చార్జ్ అల్లి అంజన్‌యాదవ్, టీఎస్‌యూ జిల్లా నేత జిల్లా సంపత్, కత్తుల జయచందన్, పూజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల స్థలం పరిశీలన


అధికారులతో వాగ్వాదం చేస్తున్న ఆక్రమణదారులు

సాక్షి ఎఫెక్ట్..

శాలిగౌరారం : మండలంలోని భైరవునిబండ గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల స్థలాన్ని ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంఈఓ నాగయ్యలతో కలిసి తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. సాక్షి దినపత్రికలో ‘అభివృద్ధికి అడ్డంకిగా ఆక్రమణలు’ అనే శీర్షికన శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. స్థల పరిశీలన చేస్తున్న అధికారులతో పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన ఇళ్లకు చెందిన ప్రజలు వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏఎస్ఐ నేతృత్వంలో పోలీసులు పాఠశాల వద్దకు చేరుకొని ఆక్రమణదారులను బయటకు వెళ్లగొట్టేందుకు ప్రయత్నించగా వారు పోలీసులతో కూడా వాదనకు దిగారు. పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో అటు పోలీసులు, ఇటు అధికారులు విషయాన్ని ఫోన్‌లో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎస్పీ.. స్పెషల్‌బ్రాంచ్(ఎస్‌బీ) పోలీసులను భైరవునిబండకు పంపారు. గ్రామానికి చేరుకున్న ఎస్‌బీ పోలీసులు పరిస్థితిని పరిశీలించారు. సంఘటనకు సంబంధించిన నివేదికను ఎస్పీకి అందించనున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా పాఠశాల స్థల ఆక్రమణదారులపై పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు మండల అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కల్తీ ఎరువులు అమ్ముతున్నారని ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న రైతులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని మన గ్రోమోర్ దుకాణంలో కల్తీ మందులు అమ్ముతున్నారని పలు గ్రామాల రైతులు శుక్రవారం మండల వ్యవసాయాధికారి ఆవుల స్పందనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తక్షణమే మన గ్రోమోర్‌ను సీజ్ చేసి రైతులను కాపాడాలని కోరారు. అనంతరం వ్యవసాయాధికారి మాట్లాడుతూ మెగా పవర్ 133 బ్యాగ్‌ల అమ్మకం నిషేధించారని, వాటిని పరీక్షించేందుకు ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో కంచుకట్ల సుభాష్, చెరుకు శ్రీరాములుగౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, ఐతగోని వెంకటేష్ ఉన్నారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ


ర్యాలీని ప్రారంభిస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ : సమాచార హక్కు పరిరక్షణ సమితి అవగాహన సదస్సు ర్యాలీని శుక్రవారం నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా కేంద్రం నుంచి కనగల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకే సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, అపెక్స్ కమిటీ జాతీయ కన్వీనర్ వైద్యం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కన్నెబోయిన ఉషారాణి, జిల్లా కన్వీనర్ కత్తి భాస్కర్‌రెడ్డి, మహిళా కన్వీనర్ చింతపల్లి సదాలక్ష్మి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బచ్చగోని దేవేందర్, టి.శ్రీనివాసరావు, పుప్పాల సత్యనారాయణ, కనగల్ మండల అధ్యక్షుడు మారపల్లి శ్రీకాంత్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

నల్లగొండ టౌన్ : బతికుండగానే మనిషి చనిపోయినట్లు మోసపూరితంగా భూమిని ఇతర వ్యక్తుల పేర మార్పిడి చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణానికి చెందిన చింతమల్ల వెంకటయ్య శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పానగల్ శివారులోని శేషమ్మగూడెంలోని సర్వే నంబర్ 370ఎ, 373 ఇ లో చింతమల్ల లింగయ్య తండ్రి నాగయ్య పేరున ఉన్న రెండెకరాల వ్యవసాయ భూమిని, ఆయన బతికుండగానే 1988 సంవత్సరంలో మరణించినట్లు రెవెన్యూ అధికారులు తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి ఇతరుల పేరున మార్పిడి చేసినట్లు లింగయ్య కుమారుడు వెంకటయ్య ఆరోపించారు. లింగయ్య 1997 ఆగస్టు 18న మరణించారని తెలియజేస్తూ కలెక్టర్‌కు మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. భూమిని మార్పిడి చేసిన విషయం తమకు తెలియదని, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

మొక్కలు నాటి సంరక్షించాలి


మొక్కకు నీళ్లు పోస్తున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. చర్లపల్లిలోని కేసీఆర్ అర్బన్ పార్కులో హరిత శుక్రవారంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించేందుకు ప్రతిఒక్కరు తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని కోరారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతలు కూడా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్‌కుమార్, వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ


పౌష్టికాహారం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ టూటౌన్ : పాతబస్తీలో గల జేబీఎస్ హైస్కూల్‌లో శుక్రవారం నల్లగొండ లయన్స్ క్లబ్ ఆఫ్ ప్లాటినం ఆధ్వర్యంలో రూ.10 వేల విలువ చేసే పౌష్టికాహారాన్ని విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్లాటినం అధ్యక్షుడు కృష్ణయ్య, ధర్మభిక్షం, జిల్లా దశరథ, స్వామిగౌడ్, ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, ఉపాధ్యాయులు గిరిబాబు, ప్రకాశ్, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, రూప, నరసింహ రెడ్డి, సంపత్‌కుమార్, రత్నమాల,రేణుక,ప్రతిమ పాల్గొన్నారు.

ఏఐసీసీ జనరల్ సెక్రటరీని కలిసిన పాశం నరేష్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ముకుల్‌వాస్నిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఆయన వెంటన మహారాష్ట్ర నాయకులు లక్ష్మణ్‌రావు ముఖ్రే ఉన్నారు.


అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేస్తున్న నరేష్‌రెడ్డి

విద్యార్థుల ర్యాలీ

నార్కట్‌పల్లి : అమ్మనబోలు గ్రామంలో ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు శుక్రవారం రోడ్డు భద్రత నియమాలు, వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం, చెట్లు నాటడం అంశాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సర్పంచ్ వరలక్ష్మిరాంరెడ్డి, బద్దం రాంరెడ్డి, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, పాఠశాల యాజమాన్యం మాదాసు అరుణ్‌రాజ్, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులున్నారు.